
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 269 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 9-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





**- భవిష్యత్తులోనూ ఆక్రమించకుండా కట్టుదిట్టం: సీఎం చంద్రబాబు - రాజముద్రతో పాస్ పుస్తకాల జారీ.. రైతులకు ఆస్తి పన్నును ఎన్టీఆర్ రద్దు చేశారు - 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పుస్తకాల పంపిణీయే లక్ష్యం - నంద్యాల జిల్లా బనగానపల్లెలో సీఎం వెల్లడి.. రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ**

**నంద్యాల, జులై 9 (వన్‌నేషన్):** భవిష్యత్‌లోనూ ప్రజల ఆస్తులను ఆక్రమించకుండా, ప్రజల ఆస్తిపై ప్రజలకే సర్వహక్కులు ఉండేలా రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం జరిగిన 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... గడిచిన రెండేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోందన్నారు. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. "గత ఐదేళ్ల పాలనలో తమ మాట వినని రైతుల భూములను 22ఏలో పెట్టి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములను లాక్కునేందుకు ప్రయత్నం చేశారు. మేం అధికారంలోకి రాగానే ఆ దుర్మార్గ చట్టాన్ని రద్దు చేసి, భూ వివాదాలకు చెక్ పెట్టాం. ధృడ సంకల్పంతో ముందుకు పోతున్నాం. గత

4లో

# గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తెలంగాణ

**- 'ప్రీమియర్ ఎనర్జీస్' మెగా సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు - పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**




**షాబాద్, జులై 9 (వన్‌నేషన్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్‌లో ప్రతిష్టాత్మక సోలార్ మాడ్యూల్స్ తయారీ సంస్థ 'ప్రీమియర్ ఎనర్జీస్' నూతనంగా ఏర్పాటు చేసిన 5.6 గిగావాట్ల మెగా ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీజీఐఐసీ (TGIIC) చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సీఎం గురువారం ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రికార్డు స్థాయిలో కేవలం 12 నెలల వ్యవధిలోనే ఈ గ్రీన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్లాంట్ ద్వారా స్థానిక యువతకు సుమారు 2,500 నుండి 3,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు (ORR) లోపల ఉన్న 2,100 చదరపు కిలోమీటర్ల పరిధిని కాలుష్య రహిత 'కోర్ అర్బన్ జోన్'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని సీఎం ప్రకటించారు. అనంతరం ప్లాంట్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి మరియు మంత్రులు.. ప్రీమియర్ ఎనర్జీస్ రూపొందించిన మొట్టమొదటి సోలార్ పవర్డ్ స్ట్రీట్ లైట్, ఎయిర్ క్లీనింగ్ సిస్టమ్ 'ఆక్సీట్రీ' (Oxytree) తో పాటు కంపెనీ నూతన ఉత్పత్తులను పరిశీలించి, యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో అన్ని సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు**
**- రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, దామోదర్ రాజనర్సింహ -**
**ఈఎస్ఐ ఏర్పాటు కు సహకరించిన మంత్రులు వివేక్ వెంకట స్వామి, దామోదర రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలిపిన జగ్గారెడ్డి.**



**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలను ఉచితంగా అందించడంతో పాటు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు సత్వర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఈఎస్ఐ వైద్య సేవలను విస్తరిస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, జగ్గారెడ్డి లతో కలిసి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా అన్ని మౌలిక వసతులు, వైద్య సదుపాయాలను కల్పిస్తూ

3లో

# మూసీ పునరుజ్జీవానికి రూ.7,345 కోట్లు

**- తొలి దశ పనులకు పరిపాలనా అనుమతులు జారీ**



**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టు అమలులో కీలక అడుగు పడింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు తొలి దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు తొలిదశలో భాగమైన జోన్-1ఏ, జోన్- 1బీ పనులను రూ.7345.12 కోట్ల(భూసేకరణ వ్యయాన్ని మినహాయించి) చేపట్టేందుకు అవసరమైన పరిపాలనా అనుమతులను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. ఈ నిధుల్లో రూ.4,500 కోట్లు ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) నుంచి తీసుకునే రుణంగా, మిగిలిన రూ.2845.12 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తరపున హెచ్ఎండీఏ, టీజీఐఐసీ సమకూర్చనున్నాయి. ఈ నిధులతో 21 కి.మీల మేర ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇందులో జోన్-1ఏలో రూ.3,232.01 కోట్లతో హిమాయత్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.మీల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు. జోన్-1బీ కింద రూ.4113.11 కోట్లతో ఉస్మాన్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు

5లో


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఆతిథ్య రంగంలో వినూత్న ఆలోచనలకు అపార అవకాశాలు

**- రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ - గచ్చిబౌలిలో 'లావా స్టోన్ ఫైర్ వరల్డ్' ప్రారంభం - ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు 50 శాతం ప్రత్యేక తగ్గింపు - రుచికరమైన వంటకాలను ఆస్వాదించే సువర్ణావకాశం**

హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్): ఆతిథ్య రంగంలో వినూత్న ఆలోచనలకు అపార అవకాశాలు ఉన్నాయని ముఖ్య అతిథి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. 'లావా ఫ్లేమ్స్ రెస్టారెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్'కు చెందిన 'లావా స్టోన్ ఫైర్ వరల్డ్'ను ముఖ్య అతిథి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, వైఎంసీఏ, సికింద్రాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గచ్చిబౌలిలో ఉన్న జనార్ధన్ హిల్స్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు దేశమంతటా





ఆతిథ్య రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందన్నారు. భోజన ప్రియులు కొత్త అనుభూతులను, విభిన్న రుచులను, మరపురాని వాతావరణాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. గచ్చిబౌలిలోని ఈ 'లావా స్టోన్ ఫైర్ వరల్డ్ రెస్టారెంట్' ప్రత్యేకత ఏమిటంటే, వేడి చేసిన లావా రాళ్లపై ఆహారాన్ని వడ్డించడం అన్నారు. ఈ కాన్సెప్ట్ దీని ప్రత్యకత అన్నారు. దీనివల్ల ఆహారం త్వరగా చల్లారిపోదన్నారు. భోజనం ముగిసే వరకు ఆహారాన్ని వేడిగా ఉంచుతుందన్నారు. సంప్రదాయ వడ్డన పద్ధతులకు భిన్నంగా ఉంటుందమ్నారు. ప్రతి సందర్భానికి సరిపోయేలా డిజైన్ చేయబడిన ఈ రెస్టారెంట్, ఒక అద్భుతమైన ఫ్యామిలీ డైనింగ్ అనుభవాన్ని, 'అ లా కార్టే' మెనూను, బఫేను అందిస్తుందని చెప్పారు. చిన్నపాటి సమావేశాలు, కిట్టీ పార్టీలు, వేడుకలకు ఇది సౌకర్యంగా ఉంటుందన్నారు. లైవ్ మ్యూజిక్, వినోదాత్మక కార్యకలాపాలతో కుటుంబాలు, స్నేహితులు ప్రశాంతంగా గడపడానికి, ఒకరినొకరు కలుసుకోవడానికి, మరపురాని వంటకాలను ఆస్వాదించడానికి సరైన వేదిక అన్నారు.

ఈ సందర్భంగా లండన్ గ్యాస్ట్రో కేర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ చంద్రశేఖర్ పులి మాట్లాడుతూ విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత చాలా మంది చక్కటి వాతావరణంలో లభించే తెలుగు వంటకాల రుచిని కోరుకుంటారన్నారు. లావా స్టోన్ ఫైర్ వరల్డ్ నాణ్యత, ఆతిథ్యంతో సంప్రదాయ రుచులను అందిస్తూ ఆ కోరికను సంపూర్ణంగా నెరవేరుస్తుందన్నారు. ఈ రెస్టారెంట్‌లోని ఆహ్లాదకరమైన వాతావరణం మరపురాని భోజన అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఇక్కడి ఓపెన్ కిచెన్ పూర్తి పారదర్శకతతో ఉందన్నారు. ప్రతి భోజనం స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో తయారవుతుందనే నమ్మకాన్ని అతిథులకు కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా లావా స్టోన్ ఫైర్ వరల్డ్ డైరెక్టర్ రిషి బైమీది మాట్లాడుతూ ఆహారంలో ఆనందాన్ని పెంపొందించే లక్ష్యంతో అత్యంత ప్రామాణికమైన వంటకాలను వడ్డిస్తూ.. ఒక గొప్ప భోజన అనుభవాన్ని అందించాలన్న సంకల్పంతో ఈ ప్రయాణాన్ని ప్రారంభించామన్నారు. మా రెస్టారెంట్‌లో రుచులు, ప్రెజెంటేషన్, ఆతిథ్యం, ఆహ్లాదకరమైన వాతావరణం వరకు ప్రతి దానిని మా అతిథులకు అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించామన్నారు. నాణ్యత, నిబద్ధతతో ఈ రెస్టారెంట్ నగరంలోని భోజన ప్రియుల, ఆహార ప్రేమికుల హృదయాలను గెలుచుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా 'లావా స్టోన్ ఫైర్ వరల్డ్' చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిలాష్ కుమార్ యలమంచిలి మాట్లాడుతూ ఈ లావా స్టోన్ ఫైర్ వరల్డ్ విశిష్టత ఏమిటంటే.. విద్యుత్‌తో వేడెక్కే లావా రాళ్లపై స్టార్టర్స్‌ను వడ్డిస్తామన్నారు. ఇదే దీని ప్రత్యకత అన్నారు. ఇది కాలుష్యాన్ని నివారిస్తుందన్నారు. ప్రతి ముక్క వేడిగా, రుచికరంగా ఉంటుందన్నారు. ఇది ఒక వినూత్న, పర్యావరణహిత కాన్సెప్ట్ అన్నారు. ఈ రెస్టారెంట్ విలక్షణమైన భోజన అనుభవాలను పరిచయం చేస్తుందన్నారు. ఇందులో విస్తృతమైన డెజర్ట్‌లతో పాటు నగరంలో ఉన్న గొప్ప రుచులు, హైదరాబాదీ వంటకాలతో కూడిన ప్రత్యేక 'ఓల్డ్ సిటీ' మెయిన్ కోర్స్ కలవన్నారు. టేబుల్ వద్ద వడ్డించే స్టార్టర్స్‌తో పాటు విభిన్న రకాల వెజిటేరియన్, నాన్-వెజిటేరియన్ స్టార్టర్స్‌ను అందించే 'సిజిల్స్ ఢ లావా' లైవ్ కౌంటర్‌ను కూడా అతిథులు ఆస్వాదించవచ్చన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరినీ అలరించేలా రూపొందించబడిన ఈ రెస్టారెంట్‌లో పిల్లల కోసం సురక్షితమైన ప్లే ఏరియాతో కూడిన ప్రత్యేక చిల్డ్రన్స్ జోన్, చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మెనూ ఉన్నాయన్నారు. దీని విస్తృతమైన మల్టీ-క్యూసిన్ మెనూ నార్త్ ఇండియన్, చైనీస్, కాంటినెంటల్, హైదరాబాదీ వంటకాల అద్భుతమైన కలయికతో విభిన్న అభిరుచులు, ప్రాధాన్యతలను సంతృప్తి పరుస్తుందన్నారు. సామాజిక బాధ్యతతో సికింద్రాబాద్‌లోని ఒక అనాథ శరణాలయానికి చెందిన సుమారు అరవై మంది పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశామన్నారు. అద్భుతమైన వంటకాలతో, నాణ్యతతో కస్టమర్లకు మరపురాని డైనింగ్ అనుభూతిని అందించే విధంగా దీనిని రూపొందించామన్నారు. మా లక్ష్యం కేవలం రుచికరమైన ఆహారాన్ని అందించడమే కాదని, ఇంటరాక్టివ్ ఎక్స్‌పీరియన్స్, పర్సనలైజ్డ్ సర్వీస్, అహ్లాదకరమైన అంబియెన్స్ ద్వారా ప్రీమియం బఫెట్ రంగానికి సరికొత్త నిర్వచనం ఇవ్వనున్నామన్నారు.

ఇందులో ఇండియన్, హైదరాబాదీ, మొఘలాయ్, ఏషియన్, కాంటినెంటల్, ఇటాలియన్, మెక్సికన్, థాయ్ వంటకాలతో కూడిన భారీ మెనూ అందుబాటులో ఉందని తెలిపారు. కస్టమర్లు ఇక్కడ ప్రత్యేకమైన 'లావా స్టోన్ స్టార్టర్స్', లైవ్ కౌంటర్స్, ఫ్రెష్ సలాడ్స్, డెజర్ట్స్, ప్రీమియం వస్తువులతో ఆధునిక పద్ధతులలో తయారు చేసిన బఫెట్ వంటకాలను ఆస్వాదించవచ్చన్నారు. ఈ సందర్భంగా 'లావా ఫ్లేమ్స్ రెస్టారెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్' డైరెక్టర్లు రాజు గడ్డం, హరిత, సుమంత్ ఉల్లెంగల మాట్లాడుతూ అత్యుత్తమ ఆహారం, వినూత్నమైన డైనింగ్ అనుభవం, నాణ్యమైన సర్వీస్ ద్వారా 'లావా స్టోన్ ఫైర్ వరల్డ్'ను నగరంలో అగ్రగామి ప్రీమియం బఫెట్ గమ్యస్థానాలలో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నామన్నారు. ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు బఫెట్ డైనింగ్‌పై 50 శాతం తగ్గింపు కలదన్నారు. 21 నుంచి 31వ తేదీ వరకు 25 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. పరిమిత కాలం అందుబాటులో ఉండే ఈ ఆఫర్ల ద్వారా కస్టమర్లు అత్యంత తక్కువ ధరలకే ప్రీమియం బఫెట్‌ను ఆస్వాదించాల్సిందిగా కోరారు. లావా స్టోన్ ఫైర్ వరల్డ్ చిరునామా: 2వ అంతస్తు, జ్యోతి ఇంపీరియల్, వంశీరామ్ బిల్డర్స్ భవనం, ప్లాట్ నెంబర్ 189-198, జనార్ధన్ హిల్స్, గచ్చిబౌలి, హైదరాబాద్, లొకేషన్: https://share.google/iHqEmBirkOJyCLeoi. రిజర్వేషన్లు, ఇతర వివరాల కోసం 999 6 999 878లో సంప్రదించండి. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ శ్రీమతి సుమతి

హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్): మల్కాజిగిరి కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ శ్రీమతి సుమతిని మర్యాద పూర్వకంగా కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా, గౌరవంగా భావిస్తున్నాను. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నిబద్ధతతో కూడిన సేవా దృక్పథం, సమర్థవంతమైన నాయకత్వం, ప్రజలతో సాన్నిహిత్యం కలిగిన పోలీసింగ్ ద్వారా ఆమె ఇప్పటికే విశిష్ట సేవలను అందించారు. మహిళా సాధికారతకు, నిజాయితీతో కూడిన పరిపాలన కు ఆమె ఒక స్ఫూర్తిదాయకమైన అధికారి. మల్కాజిగిరి కమిషనరేట్‌కు ఆమె నాయకత్వంలో మరెన్నో విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

ఈ సందర్భంగా మెహబూబ్ కాలేజ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ఆర్‌జీఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, అక్షర వాగ్దేవి స్కూల్ (కొంపల్లి) ఛైర్మన్ శ్రీ పి.ఎల్. శ్రీనివాస్‌తో కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం విశేషంగా భావిస్తున్నాను.



ఎన్. అలేఖ్య ప్రతాప్, అకాడెమిక్ డైరెక్టర్, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, ఆర్‌జీఆర్ సిద్ధాంతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మరియు సరోజిని నాయుడు వనితా మహావిద్యా లయం పాలక మండలి సభ్యురాలిగా, ఈ స్ఫూర్తిదాయ కమైన సందర్భంలో పాల్గొనడం నాకు గర్వకారణం. ఐపీఎస్ శ్రీమతి సుమతి సమర్థ నాయకత్వంలో మల్కాజిగిరి కమిషనరేట్ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు ఆదర్శవంతమైన సేవలు అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

# న్యాయ సేవల్లో నాయకత్వానికి డాక్టర్ శ్రీనివాస్ రావు కావేటికి అంతర్జాతీయ గుర్తింపు

**- మానవతా సేవలకు గాను డా. కావేటి కి కెనడా లెగసీ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రదానం - తెలంగాణకు చెందిన న్యాయవేత్తకు అంతర్జాతీయ గుర్తింపు**





హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్): కావేటి లా ఫర్మ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ అటార్నీగా, అలాగే రామ్సేయర్ అండ్ అసోసియేట్స్ పి.సి. సంస్థలో ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ రావు కావేటి కి కెనడా లెగసీ హ్యూమానిటేరియన్ అవార్డు ఫర్ గ్లోబల్ అడ్వకసీ ప్రదానం చేశారు. న్యాయవృత్తి, మానవ హక్కుల పరిరక్షణ, మానవతా సేవలు అంతర్జాతీయ న్యాయ నాయకత్వంలో ఆయన చేసిన విశిష్ట కృషికి అంతర్జాతీయ పురస్కారాలు గౌరవాలను అందుకున్నారు. ఈ గౌరవాలలో ముఖ్యమైనది యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్‌లో ప్రదానం చేసిన నెల్సన్ మండేలా అవార్డు. మానవ హక్కుల పరిరక్షణ, న్యాయ సంస్కరణలు, న్యాయాన్ని అందరికీ చేరువ చేయడంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించబడింది. తన న్యాయ సేవల ద్వారా సమానత్వం, రాజ్యాంగ సూత్రాలు, చట్టపరిపాలనను ప్రోత్సహించడం లో ఆయన చూపిన నిబద్ధతను ఈ అవార్డు గుర్తించింది.

డాక్టర్ కావేటి అంతర్జాతీయ న్యాయ రంగంలో చూపిన నాయకత్వం, వ్యక్తులు, వ్యాపార సంస్థలు, సంస్థాగత సంస్థలకు సంక్లిష్టమైన అంతర్జాతీయ న్యాయ సమస్యల పరిష్కారంలో అందించిన సేవలకు గాను ఇంటర్నేషనల్ కౌన్సెల్ లీడర్‌షిప్ అవార్డును కూడా అందుకున్నారు. మానవ హక్కులు, న్యాయ విద్య అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన కృషికి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్ అవార్డుతో సత్కరించబడ్డారు. న్యాయ సేవలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడం, అంతర్జాతీయ వేదికల ద్వారా వెనుకబడిన వర్గాలకు మద్దతు అందించడంలో ఆయన కొనసాగిస్తున్న కృషిని ఈ అవార్డు గుర్తించింది. న్యాయ వృత్తిలో ఆయన సాధించిన విశిష్ట విజయాలకు గుర్తింపుగా, ప్రపంచ ప్రఖ్యాత మార్క్విస్ హూ'స్ హూ జాబితాలో ఆయనను చేర్చారు. ఈ గుర్తింపు ఆయన వృత్తి జీవితంలోని విశేష సాధనలను, న్యాయరంగానికి అందించిన సేవలను గౌరవిస్తుంది.

డా. కావేటి సేవలు అంతర్జాతీయ మీడియా దృష్టిని కూడా ఆకర్షించాయి. ఇటీవల లిఎంఎస్ఎన్‌లి ఆయనను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ అంతర్జాతీయ సరిహద్దులను దాటి ఉన్న న్యాయ వ్యవహారాల్లో ఆయన నాయకత్వాన్ని, ప్రపంచ న్యాయ సమాజంలో పెరుగుతున్న ప్రభావాన్ని ప్రశంసించింది. ఇది న్యాయరం గానికి ఆయన అందిస్తున్న నిరంతర సేవలను, అంతర్జాతీయ సహకారం ద్వారా న్యాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆయన కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.

## డా. శ్రీనివాస్ కావేటికి మార్క్విస్ గౌరవం

తెలంగాణకు చెందిన అంతర్జాతీయ న్యాయవేత్త డా. శ్రీనివాస్ కావేటి గ వివిధ రంగాల్లో విశిష్ట వృత్తిపరమైన విజయాలు, సేవలకు గాను ప్రముఖులను గౌరవించే అంతర్జాతీయ జీవిత చరిత్రల డైరెక్టరీ లిమార్క్విస్ హూ'స్ హూలి ద్వారా గుర్తింపు పొందారు. కరీంనగర్‌కు చెందిన డా. కావేటి హైదరాబాద్‌లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. మూడు దశాబ్దాలకు పైగా అంతర్జాతీయ న్యాయరంగంలో సేవలందిస్తున్న ఆయన ప్రస్తుతం న్యూయార్క్‌లోని లికావేటి లా ఫర్మ్‌లి వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ అటార్నీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన న్యాయ సేవలు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, భారతదేశం, కెనడా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి అనేక దేశాలకు విస్తరించాయి. వలస చట్టాలు, అంతర్జాతీయ న్యాయం, కార్పొరేట్ చట్టం, వ్యాజ్యాలు, మధ్యవర్తిత్వం, కుటుంబ చట్టం, స్థిరాస్తి చట్టం వంటి పలు విభాగాల్లో ఆయన విశేష అనుభవాన్ని సంపాదించారు.

అనంతరం యునైటెడ్ కింగ్‌డమ్‌లో సొలిసిటర్‌గా అర్హత సాధించారు. తర్వాత అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఉన్నత న్యాయ విద్యను అభ్యసిస్తూ, కృత్రిమ మేధస్సు మరియు న్యాయ వ్యాజ్యాలపై ప్రత్యేక దృష్టితో న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఆయనకు లభించిన గౌరవాలలో లినెల్సన్ మండేలా అవార్డు, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ లీడర్‌షిప్ అవార్డు, అలాగే ఇంటర్నేషనల్ కౌన్సెల్ లీడర్‌షిప్ అవార్డు 2024 ముఖ్యమైనవి.

# తక్కువ స్థలంలోనే.. ఎక్కువ భద్రతతో హోమ్ లిఫ్ట్‌లు

### 'లిఫ్ట్ ది అన్-లిఫ్టెడ్' పేరిట సరికొత్త సేవలు

**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** నిర్మాణపరమైన లోపాలు, లోతైన పిట్ (గోయ్యి), మెషిన్ రూమ్‌ల ఏర్పాటుకు స్థలం లేకపోవడం వంటి కారణాల వల్ల పాత ఇళ్లలో లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం సాధ్యం కాదనే భావనకు హైదరాబాద్‌కు చెందిన 'క్యూబ్ ఎలివేటర్స్' తెరదించింది. ఇటలీకి చెందిన ప్రముఖ 'హైడ్రానిక్ లిఫ్ట్ ఎస్‌పీఏ' (Hydronic Lift S.p.A.) భాగస్వామ్యంతో ప్రీమియం ఇటాలియన్ హైడ్రాలిక్ లిఫ్ట్ సాంకేతికతను సంస్థ అందుబాటులోకి తెచ్చింది. తక్కువ సివిల్ మార్పులతోనే పాత ఇళ్లు, విల్లాలు, ఆసుపత్రులు, దశాబ్దాల నాటి భవనాల్లోనూ అమర్చగలిగేలా 'క్యూబ్ ఎలివేటర్స్' వీటిని డిజైన్ చేసింది.

భవన నిర్మాణ సమయంలోనే లిఫ్ట్ కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించని పాత ఇళ్లను సైతం దృష్టిలో ఉంచుకుని లి'లిఫ్ట్ ది అన్-లిఫ్టెడ్' (Lift the Un-lifted)* పేరిట ఈ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్‌లకు లోతైన పిట్ అవసరం లేదు, చాలా తక్కువ లోతు (మినిమమ్ పిట్) ఉన్నా సరిపోతుంది. అలాగే కాంపాక్ట్ మెషిన్ క్యాబినెట్ సరిపోతుందని సంస్థ పేర్కొంది. ఈ ఇన్‌స్టాలేషన్లన్నీ భారతదేశ జాతీయ లిఫ్ట్ భద్రతా ప్రమాణాలైన IS 17900'కు అనుగుణంగా పూర్తి సురక్షితంగా ఉంటాయని స్పష్టం చేసింది.

### 200లకు పైగా గృహాల్లో విజయవంతంగా..

హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే 200 కంటే ఎక్కువ హైడ్రాలిక్ హోమ్ లిఫ్ట్‌లను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు, మరో 100కు పైగా ఇన్‌స్టాలేషన్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని సంస్థ వెల్లడించింది. హైదరాబాద్‌లోని ఐడీఏ బాలానగర్ (IDA Balanagar)లో ఉన్న తమ సొంత తయారీ కేంద్రంలో ఎలివేటర్ క్యాబిన్లు, తలుపులు, ఇతర భాగాలను ఉత్పత్తి చేస్తుండగా.. హైడ్రాలిక్ డ్రైవ్ సిస్టమ్స్‌ను మాత్రం ఇటలీకి చెందిన 'హైడ్రానిక్ లిఫ్ట్' సరఫరా చేస్తోంది. తమ అనుబంధ తయారీ సంస్థ 'లిఫ్ట్స్ ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్' (Lifts Trade Pvt. Ltd.) ద్వారా గడిచిన ఏడాది కాలంలో హైడ్రాలిక్, ట్రాక్షన్ గేర్డ్, గేర్‌లెస్ విభాగాల్లో కలిపి మొత్తం 1400 ఎలివేటర్ క్యాబిన్లు, సేఫ్టీ కార్



ఫ్రేమ్‌లను ఉత్పత్తి చేసినట్లు సంస్థ తెలిపింది.

లగ్జరీ మాత్రమే కాదు.. అందరికీ అందుబాటులో ఉండాలి. "లిఫ్ట్ అనేది కేవలం కొత్త భవనాలకే పరిమితమైన లగ్జరీ కాకూడదు. ప్రపంచ స్థాయి ఇటాలియన్ సాంకేతికతను భారతీయ కుటుంబాలందరికీ అందుబాటులోకి, సరసమైన ధరల్లోకి తీసుకురావడమే మా లక్ష్యం. 'లిఫ్ట్ ది అన్-లిఫ్టెడ్' ద్వారా వేలాది పాత ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా సురక్షితమైన, గౌరవప్రదమైన ఆధునిక రవాణా సౌకర్యాన్ని పొందే వీలు కలుగుతుంది." లిమిస్టర్ అవినాష్ చల్లాలి, సీఈఓ & మేనేజింగ్ డైరెక్టర్, క్యూబ్ ఎలివేటర్స్. భారత్‌కు భారీ వృద్ధి అవకాశాలు: "మాకు భారతదేశం ఒక వ్యూహాత్మక మార్కెట్. అత్యుత్తమ స్థానిక తయారీ సామర్థ్యాలతో పాటు, మా ఇటాలియన్ హైడ్రాలిక్ సాంకేతికతను జోడించి భారతీయ ఇళ్లకు సురక్షితమైన, వినూత్నమైన రవాణా పరిష్కారాలను క్యూబ్ ఎలివేటర్స్ అందిస్తోంది." ఫెడెరికో లామాలి, ప్రొడక్ట్ లీడర్, హైడ్రానిక్ లిఫ్ట్ ఎస్‌పీఏ, ఇటలీ. ఈ పర్యటనలో భాగంగా ఫెడెరికో లామా.. క్యూబ్ ఎలివేటర్స్ ఇన్‌స్టాలేషన్ ఇంజనీర్లకు అధునాతన సాంకేతిక శిక్షణ ఇవ్వడంతో పాటు, 'తెలంగాణ ఎలివేటర్ అసోసియేషన్' సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ ఎలివేటర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సిహెచ్. వి. అవినాష్.. పరిశ్రమలో భద్రతా ప్రమాణాల పెంపుదలపై చురుగ్గా పనిచేస్తున్నారు. క్యూబ్ సంస్థకు చెందిన ప్రతి హైడ్రాలిక్ లిఫ్ట్.. కొత్త లిఫ్ట్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం తప్పనిసరి చేసిన IS 17900' కోడ్‌ను ఖచ్చితంగా పాటిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

ఈఎస్ఐ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే కార్మికులు వైద్య చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే అన్ని రకాల వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సంగారెడ్డిలో ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 80 లక్షల కుటుంబాలు ఈఎస్ఐ వైద్య సేవలపై ఆధారపడుతున్నాయని, ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. త్వరలో ఆర్‌సీ పురం ఈఎస్ఐ ఆసుపత్రిలో 20 పడకల డయాలసిస్ యూనిట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వచ్చే ఏడాదిలో కార్డియాలజి సెంటర్‌ను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శంషాబాద్, రామగుండం, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రుల మంజూరుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థిక భారం మోసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ కార్మికులు ఈఎస్ఐ డిస్పెన్సరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏడు ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉండగా, సంగారెడ్డిలో ఎనిమిదో డిస్పెన్సరీని ప్రారంభించడం సంతోషకరమన్నారు. రూ.200 కోట్లతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జహీరాబాద్, నారాయణఖేడ్, సదాశివపేట, ఆందోల్, జోగిపేట ప్రాంతాల ప్రజలకు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, ఈఎన్‌టీ, క్యాన్సర్ చికిత్స, ట్రామా కేర్, నేత్ర వైద్య సేవలు వంటి సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పీజీ సీట్లను కూడా కేటాయించినట్లు వెల్లడించారు.

జిల్లాలో కార్మికుల వైద్య సేవల విస్తరణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, సంగారెడ్డి రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జిల్లాగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వేలాది మంది కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మరింత వైద్య మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ఈఎస్ఐ వైద్య సేవల విస్తరణ కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని నిర్మలా జగ్గారెడ్డి అడిగిన వెంటనే మంజూరు చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామి కి, సహకరించిన మంత్రి దామోదర రాజనర్సింహ కు జగ్గారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ డిస్పెన్సరి అందుబాటులో కి రావడం తో సంగారెడ్డి ప్రాంత కార్మికులకు లాభం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. గౌతమ్ , సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌లు వనిత సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,, వైద్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నేడు హైలైఫ్ ఎగ్జిబిషన్ ఘన ప్రారంభం









**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** హెచ్ఐసీసీ--నోవోటెల్‌లో గురువారం హైలైఫ్ ఎగ్జిబిషన్ 'జూలై స్టైల్ స్పెషల్' ఘనంగా ప్రారంభమైంది . ఈ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా 350కు పైగా ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు తమ ప్రత్యేక కలెక్షన్లను హైదరాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి సినీ నటి సుభశ్రీ, నటి ప్రజ్ఞ అయ్యగారి హైలైఫ్ నిర్వాహకులు డామిక్ పలువురు ప్రముఖులు, ఫ్యాషన్ రంగానికి చెందిన ప్రముఖులు, ఫ్యాషన్ ప్రియులు హాజరుఅయ్యారు.

# ఇంద్రపాలనగరం చేనేత సహకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 9 (వన్ నేషన్ ప్రతినిధి):** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ చేనేత సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు రవ్వ నరసింహ, ఉపాధ్యక్షులు సబ్బం రమేష్, కార్యదర్శి మిర్యాల నరేష్, డైరెక్టర్స్ రవ్వ అశోక్ కుమార్, తవుటం పాండు, మిరియాల సత్తయ్య, సబ్బం నరేందర్, తవుటం పార్వతమ్మ, దొంత లావణ్య లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత వృత్తిదారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత కీర్తిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్



**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** బిజెపి నాయకురాలు సామాజికవేత్త,ప్రముఖ వ్యాపారవేత్త కీర్తి రెడ్డి జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ లోని ఆమె ఆఫీస్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్, కీర్తి రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆమెకు మంచి భవిష్యత్తు ఉండాలని రాజకీయంగా వ్యాపారంగా మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు గూడూరి శ్రీధర్ రెడ్డి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు విజయభాస్కర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానేపల్లి గ్రూప్ నుంచి 'మందిర' ప్రీమియం సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్



**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** 136 ఏళ్ల విశ్వసనీయ వారసత్వం కలిగిన మానేపల్లి గ్రూప్ ప్రీమియం సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్'మందిర బై మానేపల్లి' ను ప్రకటించింది. పంజాగుట్ట, ఏఎస్ రావు నగర్‌లో రెండు ప్రత్యేక షోరూమ్‌లతో పాటు 6,000కుపైగా ప్రత్యేక ఆభరణాల డిజైన్లను అందుబాటులోకి తీసుకురానుంది.పంజాగుట్టలోని 12 వేల చదరపు అడుగుల ఫ్యాక్టరీ అవుట్‌లెట్‌లో రిటైల్, హోల్‌సేల్, బీ2బీ సేవలు అందించడంతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు ఫ్రాంచైజీ, వ్యాపార అవకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా మానేపల్లి సిల్వర్ జ్యువలరీ షోరూం ల అధినేత లు గౌరవ్ కృష్ణ మనేపల్లి, వంశీ కృష్ణ మనేపల్లి మాట్లాడుతూ, సంప్రదాయం, నాణ్యత, ఆధునిక డిజైన్ల సమ్మేళనంగా అందుబాటు ధరల్లో ప్రీమియం సిల్వర్ ఆభరణాలను అందించడం 'మందిర' లక్ష్యమని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా షోరూమ్‌లను విస్తరించనున్నట్లు వెల్లడించారు.

# చందానగర్ నుండి మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్ వరకు విద్యార్థుల భారీ ర్యాలీ

## జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని డిమాండ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







**చందానగర్, జులై 9 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా కెజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని వామపక్ష విద్యార్థి సంఘాలు (AIFDS--AISF--SFI) ప్రకటించాయి. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ నేడు చందానగర్‌లోని దీప్తి శ్రీనగర్ నుండి మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్ వరకు విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, మహిళా విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ర్యాలీలో పాల్గొన్న AIFDS రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యాసంస్థల కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని వేలాది ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. AIFDS AISF, SFI జిల్లా నాయకులు ముతేన్నగారి శ్రీకాంత్, ధర్మతేజ బ్యాగరి అరుణ్, మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పరిరక్షించడం, విద్యార్థుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూలై 10న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**బంద్ ప్రధాన డిమాండ్లు:**

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలి. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. మహిళా విద్యార్థుల భద్రత కోసం ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలి. విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ-2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. ఈ ర్యాలీలో AIFDS రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, AIFDS జిల్లా నాయకులు ముత్తన్నగారి శ్రీకాంత్, అరుణ్, AISF నాయకులు ధర్మా, తేజ, నితీష్, SFI ఎస్‌ఎఫ్‌ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, నాయకులు మాల చందు, సాయి కిరణ్, రేవంత్. రంగారెడ్డి జిల్లా నాయకులు అరుణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అలాగే AIFDS గ్రేటర్ హైదరాబాద్ కమిటీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, జె.డి. గణేష్, శ్రీరామ్, దుర్గాప్రసాద్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఇట్లు: పల్లె మురళి, AIFDS రాష్ట్ర అధ్యక్షులు

# మా కార్యకర్తలే నా బలం : ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**నందవరం మండలం జూలై 8 వీ బాలకృష్ణ (వన్ నేషన్) :** మా కార్యకర్తలే నా బలం.. వారి కష్టసుఖాల్లో అండగా నిలవడమే నాకు ఆనందం! ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన నందవరం మండలం నది కైరవాడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు క్లస్టర్ కన్వీనర్ శ్రీ కురువ వీరేష్ గారిని వారి నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.. అవసరమైన వైద్య సహాయంతో పాటు పార్టీ తరఫున, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు

# నర్సింగ్ ఆఫీసర్లకు నిపుణులైన వైద్యులచే సిపిఆర్ శిక్షణ




**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** అత్యవసర వైద్య సంసిద్ధతను బలోపేతం చేసే నిరంతర ప్రయత్నంలో భాగంగా, హైదరాబాద్‌లోని సెయింట్ జాన్ అంబులెన్స్ ఇండియా కు చెందిన నిపుణులైన వైద్య బృందం, కొత్తగా నియమితులైన నర్సింగ్ ఆఫీసర్ల కోసం గురువారం సమగ్రమైన, ప్రాక్టికల్ (చేతుల మీదుగా చేసే) కార్డియోపల్మనరీ రిససిటేషన్ సిపిఆర్ ప్రదర్శనను నిర్వహించింది. ఈ అత్యంత కీలకమైన ప్రాణ రక్షక సెషన్‌ను, హైదరాబాద్‌లోని వైద్య విద్య సంచాలకుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన ఆరోగ్య సంరక్షణ నిపుణుల క్రిటికల్ కేర్, అత్యవసర స్పందన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ శిక్షణా కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించారు. ఫ్యాకల్టీ వైద్యులు పాల్గొన్నవారికి సరికొత్త ప్రాణ రక్షక రిససిటేషన్ ప్రోటోకాల్స్‌పై మార్గదర్శకత్వం అందించారు. ప్రాక్టికల్ విధానానికి పెద్దపీట వేస్తూ, అత్యంత ఆచరణాత్మకంగా సాగిన ఈ సెషన్‌లో స్వయంగా వేదికపైకి వచ్చి, ఫ్యాకల్టీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ సాంకేతికతలను ప్రాక్టీస్ చేశారు. ఈ ఇంటరాక్టివ్ శిక్షణా విధానాన్ని నిర్వాహకులు, హాజరైన అభ్యర్థులు ఎంతో అభినందించారు. అత్యవసర సంరక్షణ నిర్వహణలో నైపుణ్యాలను నిరంతరం పెంపొందించు కోవడం ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్రంలోని క్లినికల్ మౌలిక వసతుల పరిధిలో గుండెపోటులను, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించేం దుకు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సన్నద్ధం చేసే ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, సెయింట్ జాన్ అంబులెన్స్ ఇండియా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# మీ ఆస్తి.. మీ అధికారం..

(1వ పేజీ తరువాయి)

పాలకులు భూమి పత్రాలపైనా..సర్వే రాళ్లపైనా తమ ఫొటోలు ముద్రించుకున్నారు. ఆ ఫొటోల పిచ్చిని తొలగించేలా, కట్టుదిట్టమైన రాజముద్రతో పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తున్నాం. అంతేకాకుండా నవాబుల పాలన నుంచీ సుదీర్ఘంగా ఉన్న భూ సమస్యలను కూడా పరిష్కరించాం. పేద రైతుల కష్టాలను గుర్తించి భూములపై పన్నును రద్దు చేసిన మహానీయుడు ఎన్టీఆర్. అదే స్ఫూర్తితో 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసి, ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం." అని చంద్రబాబు అన్నారు. సంతృప్తి స్థాయిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో ఉందని, మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని చంద్రబాబు కలెక్టర్ రాజకుమారికి దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా కొలిమిగుండ్లలో జలధార- జలహారతి అతి తక్కువ రోజుల్లోనే 1,700 ఎకరాలకు సాగునీరు అందేలా చేసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని అభినందించారు.

## సీమలో గొడ్డలి పార్టీ రక్త చరిత్ర

"గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ రాయలసీమలో రక్త చరిత్ర రచించింది. సొంత బాబాయిని హత్య చేసి నాపై తప్పుడు ప్రచారం చేశారు. గంజాయి, రౌడీలు, గూండాలను ప్రోత్సహించే దిశగా గొడ్డలి పార్టీ వ్యవహరించింది. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం రాయలసీమలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఒకప్పుడు రాయల సీమ అంటే కరువు. కానీ ఇప్పుడు రతనాల సీమగా మారుతోంది. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, డిఫెన్స్ ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతున్నాయి. భవిష్యత్‌లో సీమలో తయారైన ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు దేశమంతా తిరుగుతాయి"

## ఓట్ల కోసమే తండ్రి సమాధికి పూజలు

"ఓట్ల కోసమే తండ్రి సమాధికి జగన్ పూజలు చేస్తున్నారు. బతికి ఉన్న తల్లికి, చెల్లికి ఆస్తి ఇవ్వకుండా క్షోభ పెడుతున్నారు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి అవసరమా? తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తులు ఎందుకు? గతంలో రాయలసీమ ఎత్తిపోతల ప?థకాన్ని అనుమతులు లేకుండా చేపట్టడం వల్ల గ్రీన్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. అందుకు నాపై నిందలు వేశారు. తిరుపతి జిల్లాలో శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తురు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం. పేద ల సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని చంద్రబాబు తెలిపారు. రాబోయే రోజుల్లో రాయలసీమ రతనాల సీమగా మారడంతో పాటు రైజింగ్ సీమగా తయారవుతుందన్నారు.



మంత్రాలయం, జులై 9 (వన్‌నేషన్): మహానేత రైతు భాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.ఆర్. జయంతి సందర్భంగా మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి.



హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్): తెలంగాణ రాష్ట్రా ఉద్యమకారుల కెకె కమిటీ సమావేశం శృతి భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో K కేశవరావు చైర్మన్,కోదండరాం ప్రొఫెసర్, రాములు నాయక్,ఎంఎల్సీ అదంకి దయాకర్,శోభన్ రెడ్డి మరియుఉద్యమంలో పాల్గొన్న తోలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సాజీదా సికందర్,వీవీ షరీఫ్,వెదు కుమార్, కొండా లక్ష్మణ్,డాక్టర్ సూరి,మీరా కిషోర్, సనాఉల్లహ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

## చారిత్రత్మక పాతబస్తీ బోనాల ఉత్సవాలకు

# అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తాం

### చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్

**హైదరాబాద్, జులై 9 (వన్‌నేషన్):** చారిత్రత్మక పాతబస్తీ బోనాల ఉత్సవాలను ప్రశాంత అవతరణ వాతావరణంలో నిర్వహించుకునేందుకు అన్ని విధాల సాయ సహకారాలను పోలీస్ శాఖ అందజేస్తుందని చార్మినార్ జోన్ డిసిపి ఖరే కిరణ్ ప్రభాకర్ అన్నారు. గురువారం హరిబౌలి శాలిబండ ప్రాంతంలోని కాశి విశ్వనాథ దేవాలయాం నుండి ప్రతి ఏత ఘటాలను తయారు చేసుకొని వివిధ దేవస్థానాల కమిటీలు ఘటాలను ఇక్కడి నుంచే ఊరేగింపు బయలుదేరు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు బోనాల ఉత్సవ కమిటీ ఛైర్మన్ మల్యాల మధుసూదన్ యాదవ్, ఛత్రినాక ఏసీపీ చంద్రశేఖర్, మొఘల్ పురా సీఐ శ్రీను పోలీస్ సిబ్బందితో పర్యటించారు. రహదారిలలోని ప్రధాన కూడలియ వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కన్న మాదన్న దేవస్థాన సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన బందోబస్తు ను ఏర్పాటు చేసి శాంతియుతమైన వాతావరణంలో ఉత్సవాలను జరుపుకునేందుకు అన్ని దేవాలయాల ఉత్సవ కమిటీలకు సాయసాకారాలను అందజేస్తామని ఆయన తెలియ జేశారు. అమ్మవారి ఘట్టాలను వివిధ దేవాలయాలలో ప్రతిష్టించేందుకు ప్రతి ఏడాది కాశీ విశ్వనాథ దేవాలయం నుంచి ఊరేగింపు బయలుదేరుతున్న విషయాన్ని డీసిపికి వివరించడం జరిగింది. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బందుబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అక్కడి నుంచి హరిబౌలి బంగారమైతమ్మ దేవాలయం రోడ్డు ద్వారా అక్కన్న మాదన్న దేవాలయానికి చేరుకొని అక్కడ అమ్మవారికి పూజలు నిర్వహించారు.

పాతబస్తీ దేవాలయాల పరిసర ప్రాంతాలను



పర్యటించిన జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సత్యనారాయణ జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ కె సత్యనారాయణ తో పాటు జలమండలి టీజీఎస్పీడీసీఎల్ జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఊరేగింపు కమిటీ తో పాతబస్తీ దేవాలయాల పరిసర ప్రాంతాలలో పనుల గురించి ఏర్పాట్లను పర్యటించారు. కాశీ విశ్వనాథ దేవాలయం నుంచి ప్రారంభమైన జెడ్పీ పాదయాత్ర ప్రధాన దేవాలయాలు గుండా కొనసాగింది. కాలినడకన బయలుదేరిన ఆయన ఆయా దేవాలయాల వద్ద నెలకొన్న ప్రధాన సమస్యలను పరిశీలించారు. ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని విషయాన్ని దేవాలయాల ప్రతినిధులు చెప్పిన సమస్యలను జెడ్సీ నోట్ చేసుకున్నారు. అన్ని పనులు చేయిస్తా అన్నాడు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలన్నారు. కాశీ విశ్వనాథ దేవాలయం నుంచి ప్రారంభమైన ఆయన పర్యటన మీరాలం మండిలో ముగిసింది. ఆయనతో పాటు జిహెచ్ఎంసి ఎస్సి ఇందిరా, ఎలక్ట్రికల్స్ ఇంచార్జ్ సత్యనారాయణ రెడ్డి, జలమండలి జనరల్ మేనేజర్ శ్యాంసుందర్ నాయక్, డీజీఎం మోహన్ రాజ్, మేనేజర్ రాజు, మరో మేనేజర్ ప్రేమ్ కుమార్, లతోపాటు టీజీఎస్పీడీసీఎల్ ఏఈలు సత్య ప్రకాష్, దస్తగిరి ఉన్నారు.

# మూసీ పునరుజ్జీవానికి రూ.7,345 కోట్లు

(1వ పేజీ తరువాయి)

11.80 కి.మీల ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను ఈపీసీ (ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో చేపట్ట నున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే, ప్రాజెక్టు అమలు, పర్యవేక్షణ కోసం ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పీఎంసీ) నియామకానికి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని పునరుజ్జీవింపచేయడమే లక్ష్యంగా సమగ్ర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆధునిక పట్టణ మౌలిక సదుపాయాలు, సుస్థిర రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 200 చదరపు కి.మీ మేర హైదరాబాద్ నగర పరిసర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాజెక్టు తొలి దశలో 21 కి.మీ లప్రాధాన్య మార్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. కాగా, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా శాస్త్రీయ ప్రణాళికను రూపొందించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు అధికారులకు సూచించారు. ప్రాజెక్టు మొదటి దశలో భాగమైన ఉస్మాన్‌సాగర్, నార్సింగి ఎస్‌టీపీలను గురువారం ఆయన సందర్శించారు. పర్యావరణ సమతుల్యత, పట్టణాభివృద్ధి కోసం ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్లు తెలిపారు.

---




తమిళ సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'జననాయగన్' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. సినిమా విడుదలకు సంబంధించి కీలకమైన సెన్సార్ ప్రక్రియ తాజాగా పూర్తయింది. ఈ సినిమా సెన్సార్ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి కష్టాలను ఫేస్ చేసిందో తెలియంది కాదు. చివరికి ఇందులోని హీరో విజయ్.. తమిళనాడు సీఎంగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఇప్పటి వరకు రిలీజ్‌పై సరైన క్లారిటీ రాకపోవడంతో.. ఫ్యాన్స్ అంతా నిరాశలో ఉన్నారు. ఇక ఇప్పుడు రీజనల్ సెన్సార్ బోర్డు బెంగళూరు కార్యాలయం ద్వారా ఈ చిత్రానికి క్లియరెన్స్ లభించింది. సినిమాలో ఉన్న హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్సులు, పవర్‌ఫుల్ డైలాగుల నేపథ్యంలో సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యూ' సర్టిఫికేట్‌ను జారీ చేసింది. ఈ చిత్ర రన్‌టైమ్ విషయానికి వస్తే.. సెన్సార్ బోర్డు ధృవీకరించిన వివరాల ప్రకారం సినిమా నిడివి 183.11 నిమిషాలు (సుమారు 3 గంటల 3 నిమిషాల 11 సెకన్లు) ఉంది. రన్‌టైమ్ 3 గంటలు బీట్ చేసినప్పటికీ, కథనంలో ఉన్న ఉత్కంఠ ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తమిళనాడు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సిన ఈ చిత్రం.. సెన్సార్, కోర్టులంటూ తిరిగి తిరిగి.. ఇప్పటికి విడుదలకు సిద్ధమైంది. అయితే మేకర్స్ ఇంకా విడుదల తేదీని మాత్రం ప్రకటించారు.

# ప్రశ్న రావణ్ అలియాస్ జోసెఫ్ వెనుక జగన్ రెడ్డి హస్తం

### - సమతా సైనిక్ దళ్ -సాక్షాదరాలతో నిరూపించడని సమతా సైనిక్ దళ్ సిద్ధం



**ఎమ్మిగనూరు, జులై 9 (వన్‌నేషన్):** దళిత క్రైస్తవుల యస్ సి హోదా ఉద్యమానికి సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని సమతా సైనిక దళ్ రాయలసీమ జిల్లాల ప్రతినిధి రంగయ్య పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమస్యలు మాట్లాడుతూ క్రైస్తవుల యస్ సి హోదా అంశం ఇప్పటిది కాదని 1959 నుండి పోరాటం జరుగుతుంది అని కానీ ప్రస్తుతం ఈ అంశం రాజకీయ ప్రయోజనాలకు వైసీపీ వాడుకోవడం బాధాకరం అని రంగయ్య తెలిపారు. ప్రశ్న రావణ్ వెనుక జగన్ రెడ్డి హస్తం ఉన్నట్టు సాక్షధారాలతో సహా నిరూపించడానికి సమతా సైనిక్ దళ్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఏలూరు దళిత క్రైస్తవ సభ లో గత వైసీపీ లో పదవులు పొందిన పలువురు దళిత నాయకులు ప్రసంగాలలో ఒక్కరు కూడా దళిత క్రైస్తవ యస్ సి హోదా గురించి మాట్లాడలేదని కూటమి ప్రభుత్వం ని టార్గెట్ చేస్తూ విమర్శించడం హైందవ సనాతనన్ని అసభ్యంగా మాట్లాడటం లో జగన్ రెడ్డి కుట్ర బట్టబయలు అయింది అని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. దేశం లో ఏ రాష్ట్రము లోలేని క్రైస్తవులకు బిసి-సి హోదా ని రాష్ట్రము లో చంద్రబాబు కల్పిస్తున్నారని తెలిపారు. దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాలు , రాజ్యాంగబద్ధ సంస్థలు తీసుకునే నిర్ణయాలు అని కానీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనలు, అనవసర రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించే వైసీపీ ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అయన తెలిపారు. దేశంలో దళిత సిక్కులు,బౌద్ధులు కేంద్రంతో పోరాడి యస్ సి హోదా తెచ్చుకున్నారని తెలిపారు.గత ప్రభుత్వం లో ప్రతీ సభ కు చేతిలో బైబిల్ తో, నా కుటుంబం క్రైస్తవ కుటుంబం నేను దళితుల మేనమామ అని చెప్పుకుంటూ తిరిగిన జగన్ రెడ్డి కి అప్పుడు గుర్తు రాలేదా అని అయన ఏద్దేవా చేశారు.భారత రాజ్యాంగం లో వాక్ స్వతంత్రం కి కూడా పరిధి ఉంటుందని అది దాటితే చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని రావణ్ కి కూడా అదే జరిగింది అని అయన తెలిపారు.దళిత క్రైస్తవులు రాజకీయాలకోసం కాకుండా కేంద్రం పై పోరాటానికి సిద్ధం అవ్వాలని సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని పిలుపునిచ్చారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### డాక్టర్ మాచాని సోమనాథ్



**ఎమ్మిగనూరు, జులై 9 (వన్‌నేషన్):** ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మాచాని సోమనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా మాచాని సోమనాథ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రస్తుత ఉరుకు, పరుగుల జీవితంలో శారీరక, మానసిక దృఢత్వమే మనిషికి నిజమైన సంపద. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ప్రశాంతమైన జీవితం గడపడమే మహాభాగ్యం అని అలాంటి భాగ్యాన్ని కొద్దో గొప్పో ప్రజలకు కల్పించాలి అనే సంకల్పంతో ఈనెల 14వ తేదీన మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ కర్నూలు వారి సహకారంతో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో నిర్వహిస్తున్నట్లు మాచాని సోమనాథ్ తెలియజేశారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం యందు బీపీ, షుగర్ (=దీూ), గుండెకు సంబంధించిన ఈసీజీ 2 టు డి ఈకో ( 2D Echo )ఊపిరితిత్తులకు సంబంధించిూఖీ వంటి సుమారు 3 వేల రూపాయల విలువగల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పాత్రికేయ సోదరులు, మీడియా మిత్రులతో పాటు ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ వార్డులలోని ప్రజలు, ఎమ్మిగనూరు పరిసర ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగించుకోవాలని కోరడం జరిగినది.

# వైయస్సార్ తెలుగు ప్రజల గుండె చప్పుడు



**ఎమ్మిగనూరు జూలై 8 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** మహానేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండె చప్పుడు అని ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త కె. రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్ 77వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, గజమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి మానవతా సేవను చాటారు. మహానేత వైఎస్సార్ గారి సేవా స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టేలా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన ప్రజానాయకుడు. రైతు, పేద, విద్యార్థి, మహిళ, వృద్ధుడు, కార్మికుడు ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే తన పాలన లక్ష్యంగా పనిచేశారు.ఆయన హయాంలో ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, 104 వైద్య సేవలు, ఎన్నో పథకాలను తీసుకొచ్చిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

